# సూత్రం

కప్పగంతుల మల్లికార్జునరావు



మా నాన్న ఇచ్చిన అప్పులు తాలూకు బాకీలను వసూలు చేసుకొని రావటానికి నేను శ్రీకాకుళం ప్రాంతాలకి వెళ్లాను.

నాన్న ఉద్యోగ జీవితం చాలా భాగం ఆ ప్రాంతాల్లోనే గడిచింది. ఎక్కువ వడ్డీలకు డబ్బు అప్పు ఇచ్చి తీర్చలేనివాళ్ల ఆస్తుల్ని జప్తు చేసుకొని త్వరగా ధనవంతుల జాబితాలోకి వెళ్తుండేవారు ఆ రోజుల్లో ఆ ప్రాంతాలలో. తనూ అలా ధనవంతుడు కావాలన్న ఆశ అయితే నాన్నకుంది కాని ఆ టెక్నిక్కులు మాత్రం తెలియవు. అంత కరకు గుండె లేదు. ఫలితంగా ఆయన చనిపోయే నాటికి ఆయన సంపాదనంతా ప్రో నోట్లమీదే ఉంది.

ఆ ప్రోనోట్లతో పాటు చెల్లెలి పెళ్లి బాధ్యత నాకు వారసత్వంగా వచ్చిన ఆస్తి. అసలే నాది నోటికీ చేతికీ చాలని ఉద్యోగం. కట్నాలివ్వందే చెల్లెలి పెళ్లికాదు. అంచేత ఎలాగోలాగు ఆ బాకీలు వసూలు చేసుకోటం తప్పదు.

ప్రోనోట్లు తీసుకుని వెళ్లి ప్రతి బాకీదారుని దర్శించాను. వడ్డీలు మొత్తం తోసేసినా సగానికి సగం అన్నా వసూలు కాని బాకీలే చాలా వున్నాయని మొదటిసారి వెళ్లినప్పుడే గ్రహించాను. కాస్త కష్టపడ్తే పదిహేనువేల దాకా వసూలు చేసుకోవచ్చు.

ఆ భరోసాతోనే చెల్లెలికి సంబంధం ఏదో కుదిరితే నిశ్చయించేసాను. పదిహేనువేలు కట్నం — పెళ్లి ఖర్చులు కనీసం నాన్న తాలూకు ప్రోనోట్ల ఆస్తిలో పదివేలన్నా వసూలయితే ఫర్వాలేదనుకొని వెళ్లాను. నాలుగురోజులు ఆ ప్రాంతాల్లో తిష్టవేసి అడ్డమైనవాళ్ల కాళ్లు పట్టుకుంటే అయిదువేలు వసూలయింది.

ఆ అయిదువేలు రేపు ఉదయంలోగా పెళ్లివాళ్లకు అడ్వాన్సుగా ముట్టచెప్పాలి. అంచేత విజయవాడ వరకు టిక్కెట్టు కొన్నాను.

రిజర్వేషన్ పెట్టెలో సీటు కోసం ట్రై చేస్తూ కూర్చుంటే మొదటికే మోసమొచ్చి అసలు రైలే ఎక్కలేకపోతానేమోనన్న భయం వేసింది. పైగా ఎండాకాలం రద్దీ.

జనరల్ కంపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించటం గగనమే అయింది. అయితే లోపలికి వెళ్లీవెళ్లగానే నన్ను అదృష్టం ఆహ్వానించింది.

అంతవరకూ పై బెర్త్ మీద పడుకొని వున్న పెద్దమనిషి క్రిందకి దిగుతూ "కావాలంటే కాసేపు యిక్కడ పడుకోండి. నేను క్రింద కూర్చుంటాను" అన్నాడు.

క్రింద కిటికీ పక్కన అతని భార్య, ఇద్దరు పిల్లలు కూర్చునివున్నారు. వాళ్ల మధ్య అతను మెల్లగా కూర్చున్నాడు.

నాకు పడక సుఖం కన్నా జేబులో డబ్బు యొక్క భద్రత ముఖ్యం. ఆ జనంలో నిల్చుంటే జేబులో డబ్బుకు భద్రత ఏముంది! యిప్పుడయితే ఫర్వాలేదు.

డబ్బుని దాచినచోటును నోసారి చూచుకుని అది భద్రంగా వుందన్న తృప్తితో నేను పైన బెర్త్ మీదవున్న సామాను మధ్య కాస్త నడుం వాల్చాను. మూడురోజులుగా అడవుల్లో తిరిగివున్నానేమో కళ్లు మూయగానే నాకు చిన్న కునుకు పట్టింది.

తిరిగి నాకు మెలకువ వచ్చేసరికి రైలుపెట్టె వాతావరణంలో పెద్ద మార్పేమీలేదు. కాకపోతే కొన్ని పాతమొహాలు స్థానంలో కొత్త ముఖాలు వచ్చాయి.

'యువరాణిగారికి మళ్ళీ అలక వచ్చిందే? చక్కనమ్మ చిక్కినా అందంగా వుంటుందన్నట్లు యువరాణిగారు అలిగినా అందంగానే వుంటుంది' ఆ ధోరణి సాగుతూనే ఉంది.

నేను కిటికీ వద్ద సీటువైపు చూచాను. నాకు బెర్త్ యిచ్చినాయన భార్య రెండేళ్ల పిల్లను ముద్దు పెట్టుకుంటూ అంటోంది.

యింతలో అయిదేళ్ల కుర్రాడు తల్లి గడ్డం పట్టుకుని తన వైపు తిప్పుకుని ఆమె చెవిలో ఏదో చెప్పాడు.

"జమీందార్‌గారికి ఏమో కావాలిట? విన్నారా!" ఆమె భర్తతో అంది.

'ఏమిటి కావాలిట!' అన్నట్లు నీరసంగా భార్యవైపు చూచాడు అతను.

అప్పటికే పెట్టెలో తినుబండారాలు అమ్మేవాళ్లు అరుస్తున్నారు.

'వేడివేడి వేరుశనగలండీ, జీడిపప్పుల్లాంటి రష్యా పల్లీలు నోట్లో వేసుకుంటే కరిగిపోయే వేరుశనగలండీ'

'కాలక్షేపం బఠాణీలండీ. గరమ్ గరమ్ బఠాణీలు'

'నిమ్మతొనలండీ. నిమ్మతొనలు. అమెరికా నిమ్మతొనలు'

'ఎండాకాలంలో వేడివేడి వస్తువులకి విలువలేదండీ. చల్లటి మజ్జిగ. గ్లాసు పావలా. అమృతంలా గుండాలండీ బాబూ'

చిన్నపిల్ల నిమ్మతొనల వైపు ఆశగా చూసింది. పిల్లవాడు వేరుశనగకాయల్ని బఠాణీలను మార్చి మార్చి చూస్తున్నాడు.

"అబ్బాయ్ వేరుశనగకాయలూ.. ఇలారా.." అతను కేక వేసాడు.

'మా జమిందారు వేరు శనగకాయలు తినడమ్మా. జీడిపప్పే తింటాడు. కదురా జమిందార్! మా యువరాణిగారవుతే లిమ్కా, కిస్మత్‌లు తప్ప ముట్టరు. రైల్లో అసహ్యంగా ఈ వస్తువులెందుకండీ. స్టేషన్ వస్తుందిగా. అప్పుడు డ్రింక్‌లు, జీడిపప్పులు....'

ఆమె అలా చెప్తూనే ఉంది. అతను వేరుశనగకాయలు కొన్నాడు. నలుగురికీ నాలుగు చిన్నగొట్టాలు..

ఇంతలో జమిందార్ తల్లి చెవిలో ఏదో చెప్పాడు.

'చూచారా! మన జమిందార్ తెలివితేటలు! వాడు పెద్దయితే పెద్ద పోలీస్ ఆఫీసర్ అవుతాడండీ. ఏయ్ అబ్బీ ఏది ఆ గొట్టం ఇలా ఇవ్వు..'

'ఎందుకండీ!'

'ఎందుకేమిటి. నీ మోసాన్ని మా జమిందార్ పట్టేసాడులే. గొట్టాల అడుగున అట్టముక్కలు పెట్టావుటగా!' ఆమె బుట్టలోనుంచి గొట్టాన్ని లాక్కొన్ని

**అతను బెర్త్ ఎక్కిపడుకున్నాడు. అతని భార్య మాత్రం ఏదేదో మాట్లాడుతూనేవుంది. కానీ నాకూ వారికీ మధ్య జనం అడ్డుగోడ కట్టేయటంవల్ల వారిని అబ్జర్వ్‌చేసే అవకాశం లేకపోయింది. ఆమె మాటలూ విన్పించలేదు.**



అడుగు పరీక్షించింది. అడుగు వైపునుంచి అట్టముక్కల్ని లాగింది.

'మాచారండీ మోసం... మా జమిందార్ చెప్పబట్టిగాని..'

'మోసమేందమ్మోవ్. పావలాకు ఆ గొట్టం నిండా 'కాయలు కొలిచిస్తే మేం మట్టి తినాల్సిందే. అడుగున అట్టలు పెడ్తామని అందరికీ తెల్సిందేగా! కావాలంటే తీసుకో. లేకపోతే మానేయ్...'

వేరుశనగ కాయల అబ్బి మోసం అలా బయటపడ్డా అతని డిమేండ్ ఏమీ తగ్గలేదు.

వేరుశనగ కాయలు వొల్చి కూతురికి తినిపిస్తూ ఆమె కూతుర్ని వొకటే పొగడసాగింది.

రెండేళ్ల ఆ పిల్లపేరు జయలక్ష్మి అని ఆమె మాటలద్వారా తెల్సింది. ఆపిల్లకు వొక చెవిలేదు. ఆ స్థానంలో చిన్న కంత, కొంత చర్మం వున్నాయి. ఆ పిల్లను చూపించడానికే వారు రాయవెల్లూరు పోతున్నారు. ఆపరేషన్ చేస్తే చెవి ఆకారం మామూలుగా వస్తుందని ఎవరో చెప్పేరట.

'మా యువరాణీదంతా నా పోలిక. ఆ చెవికాస్తా బాగయ్యాక రాణీగారి . అందచందాలకు పట్టపగ్గాలుంటాయా! యాభైవేల కట్నం పోసయినా...?

ఆమెకు పిల్లలే సర్వస్వం అనిపిస్తుంది ఆమె

మాటలువిన్న వారికెవరికైనా. తనధోరణిలో తను మాట్లాడుకోవటమే కాని వాటిని విన్నవారు నవ్వుకొంటారన్న స్ఫురణే ఆమెకున్నట్లు కన్పించదు.

వారు నిజంగా ధనవంతులో కాదో తెలియదు. కానీ ఆమె పిల్లలిద్దరి చుట్టూతా నిర్మించుకొంటున్న మహాసౌధాలు మాత్రం చాలా ఖరీదైనవి.

'యిప్పుడు ఈ డ్రెస్‌లతో వూరుకొన్నారుగాని యింకా నాలుగేళ్ళుపోతే మనకి పిల్లల బట్టలకే బోలెడు ఖర్చవుతుందండోయ్. జమీందార్‌గారు బెల్‌బాటమ్స్, సఫారీలు అంటారు. యువరాణిగారేమో మేక్సీలంటుంది...'

ఆమెనే చూస్తున్నాను నేను. ఆమె మాటల్నే వింటు వింటున్నాను.

ఆమె అంత పెద్ద అందగత్తేంకాదు. పిల్లలు కూడా పెద్ద అందగాళ్లేంకారు. అయినా ఎన్నెన్ని అందమైన వూహలు...!

అవన్నీ ఆమె కలలా! లేక వాస్తవాలా!

కూతురికి, కొడుక్కి పెళ్లయినట్లు వూహించేసిందామె.

'నేను ఎన్నికచేసుకొన్న నాకోడలికేం! అపరంజి బొమ్మ. సుగుణాల రాశి. అయితే మాత్రమేం లాభం! ఈ జమీందారుగారికి పెళ్లాం వచ్చాక మేం గుర్తుంటామా! మా మొహం చూస్తాడా! అమెరికాకు వెళ్లిపోడూ! లంకంత కొంపలో నేను ఆయన — బిక్కు బిక్కు మంటూ ఎలా మాకు కాలం గడుస్తుందో ఏమో! యిక ఈరాణిగారే మాకు దిక్కు. యువరాణిగారూ, మీరు మీ ఆయన చుట్టూ తిరుగుతారా! మీ చుట్టూ ఆయన్ని తిప్పుకొంటారా! మీచుట్టూనే ఆయన తిరుగుతారులే. అప్పుడప్పుడు మీ శ్రీవారితోకల్సి మా వద్దకొచ్చి పోతుండండి రాణిగారు. మీకుగాని, మీ రాజావారిక్కాని మర్యాదల్లో లోపం ఏం జరగనివ్వంలే...'

అది తల్లిమనసు?

అందరి తల్లుల మనస్సుల్లో అలాంటి భావనలు వుండవచ్చు.

తన భావనల్ని ఆచరణలో పెట్టగల శక్తి వున్నదేమో ఆమె పైకే చెప్పుకొంటోంది! కానీ ఆ అదృష్టం ఎందరు తల్లులకుంటుంది! ఎందరు పిల్లలకుంటుంది!

నాకు మా అమ్మ గుర్తుకు వచ్చింది. మా చెల్లెలు గుర్తుకొచ్చింది. రైలు ఏదో స్టేషనులో ఆగింది.

వాల్తేరు స్టేషన్‌లో కంపార్టుమెంట్ చాలా ఖాళీ అయినట్లు అయి అంతలోనే నిండిపోయింది. ఈలోగా నేను విండో దగ్గర వో సింగిల్ సీట్ సంపాదించుకున్నాను.

నాకు బెర్తుయిచ్చినాయన భోజన కార్యక్రమం అదీ రైలు పెట్టెలోనే ముగించి తిరిగి బెర్త్ ఎక్కేడు.

'ఎక్కడనుంచి వస్తున్నారు!' నేనే పలకరించాను ఆయన్ని.

'ఖరగ్‌పూరునుంచండీ. అక్కడే వుద్యోగం చేస్తున్నా. మా అమ్మాయిని రాయవేలూరులో డాక్టర్లుకు చూపించినట్లుంటుందని, తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించినట్లు అవుతుందని, దేశాన్ని చూసినట్లు అవుతుందని యిలా బయలుదేరేమండీ'.

'ఫేమిలీతో ప్రయాణం కదా! రిజర్వేషన్ చేయించుకొని వుండాల్సిందండి.. దిగేజనం ఎక్కేజనం — ఏం యిబ్బంది పడగలరు చెప్పండి.

'రిజర్వేషనుకు ప్రయత్నం చేసేమండి. కలకత్తాకు కూడా మనిషిని పంపించి ప్రయత్నించాను. దొరకలేదు. ఏం చేస్తాం చెప్పండి. నా ఆరోగ్యం అసలే అంతంతమాత్రం...?

అతను ఏం వుద్యోగం చేస్తున్నది నేను అడగలేదు. అతను చెప్పలేదు. కానీ అతను భార్యకు పూర్తిగా విరుద్ధంగా కన్పించాడు.

అతను బెర్త్ ఎక్కి పడుకున్నాడు. అతని భార్యమాత్రం ఏదేదో మాట్లాడుతూనే వుంది. కానీ నాకూ వారికీ మధ్య జనం అడ్డుగోడ కట్టేయటంవల్ల వారిని అబ్జర్వ్ చేసే అవకాశం లేకపోయింది. జనం రణగొణ ధ్వనిలో ఆమె మాటలు వినిపించలేదు.

అయినా వాళ్లను గురించి తెల్సుకోవాలన్న దుగ్ధ నాకెందుకు!

రైల్లో ఎంతమంది ప్రయాణీకుల్తో పరిచయాలవ్వవ్! వాళ్లందర్నీ సీటు మారంగానే మర్చిపోవటం లేదూ!

నేను నా చెల్లెలి పెళ్లికి డబ్బు సంపాదించే మార్గాలను ఆలోచించటానికి ప్రయత్నంచేసాను. అయినా మధ్యమధ్య మనసు వాళ్లవైపు పోతూనే వుంది. ముఖ్యంగా ఆ తల్లి... పిల్లలు... నన్ను ఎందుకో ఆకర్షించారు.

* * *

'ఏమండోయ్. మా రాజమండ్రి మా రాజమండ్రి అంటూంటారుగా మాటిమాటికీ. ఇదిగో మీ రాజమండ్రి వచ్చింది. కనీసం స్టేషనన్నా చూడండి. అలాగే ఈ మరచెంబుతో గోదావరి నదీజలం పట్టుకు రండి. యువరాణీవారికి జమీందారు గారికి తాగిస్తాను'

రాజమండ్రిలో జనం కొంతమంది దిగేరు. అంచేత ఆమె, పిల్లలు నాకిప్పుడు స్పష్టంగా కన్పిస్తున్నారు.

'నాకేమిటో నీరసంగావుంది శాంతా' అంటూ అతను బెర్త్‌పైనుంచి నెమ్మదిగా దిగేడు.

'అయితే మీరొద్దులెండి. నేనేదిగివెళ్లి మంచినీళ్లు పట్టుకొస్తాను. పిల్లలకి కాసిని గోదావరి జలం తాగిస్తే పుణ్యం వస్తుందని ఆశ. యువరాణిగారికి ఆ గోదావరి మాత పుణ్యాన ఆ చెవి బాగవుతే...'

'అలాగేలే. ఈ మాత్రానికి ఆడదానివి — నువ్వు రైలు దిగటందేనికి? నేను తీసుకొస్తానుగా?'

అతను మరచెంబు అందుకొన్నాడు. ఈలోగా కొడుకు తల్లిచెవిలో రహస్యంగా ఏదో చెప్పాడు.

'జమీందారుగారికి పనసపండు కావాలటండోయ్. కానీ యిప్పుడు కాదులెండి. తిరుగు ప్రయాణంలో తప్పక కొనాలి ఏం!'


అతను నవ్వి మరచెంబు తీసుకొని బయలుదేరాడు.

సార్ మంచినీరు నేను తెచ్చిస్తాను. ఆ మరచెంబు ఇలా ఇవ్వండి. ఈ జనాన్ని తోసుకొని మీరు ఏం దిగుతారు!

'ఫర్వాలేదండీ. మా తాతల కాలంలో రాజమండ్రి మా వూరట. జన్మభూమిని వొక్కసారి చూసుకొన్నట్లు అవుతుంది గదా! ఆ నేలమీద కాస్త కాలుపెట్టివస్తే నాకు తృప్తి.

అతను జనాన్ని అతికష్టంమీద తోసుకొంటూ కిందికి దిగేడు.

ప్లాట్‌ఫామ్ నా కిటికీవైపుగా వుండటంవల్ల నేను అతడిని గమనిస్తున్నాను. అతను రైలు దిగి స్టేషనంతా కళ్లతోనే ఒక్కసారి కలయచూసేడు. ఆ గాలి... ఆ వాతావ



## ఫూల్


"మా అమ్మాయి ఇంత గొప్పటి పిల్లకాకుండా వుంటే నువ్వు ప్రేమించి వుండే వాడివేనా?" అడిగాడు అమ్మాయి తండ్రి— ఆ ప్రేమికుణ్ని

"అనుమానం ఎందుకు? తప్పకుండా ప్రేమించే వాణ్నే"

"అయితే ఫో.. మా యింట్లో ఫూల్స్‌కి చోటు లేదంతే" ఖచ్చితంగా చెప్పాడు.

—ఆర్.దమయంతి (సికింద్రాబాద్)

అదయ్యాబాబు





### హెల్

“గొప్పవ్యాపారవేత్త మరణం తర్వాత విశ్రాంతికోసం పైలోకానికి వెళ్తున్నాడు. సేల్స్‌మేన్ ఎదురయి “గుడ్‌మార్నింగ్ సార్. ఎప్పాయింట్‌మెంట్‌కోసం వచ్చా” చెప్పాడు.

“అప్పాయింట్‌మెంట్ ఏమిటీ” అడిగాడు.

“మీకు జ్ఞాపకం లేదాసార్? నేనెప్పుడు ఆఫీసుకు వచ్చినా ‘సీ మీ ఇన్ హెల్’ అనే వారుగా” వివరించి చెప్పాడు.

—ఆర్.దయమంతి (సికింద్రాబాద్)

రణం... అతను సర్వం మర్చిపోయినవాడిలా అలా ప్లాట్‌ఫాంపైన కాస్సేపు నిలబడ్డాడు.

‘ఏమండీ... ఆయన... రైలు కదులుతుందేమోనండీ’ ఆమె ఆత్రంగా అంటోంది.

అవును. బండి స్టేషనుకొచ్చి చాలాసేపయింది. కదలవచ్చు. నేను తిరిగి ప్లాట్‌ఫాం వైపు చూచాను. ఆయన పూర్వం నిల్చున్న చోటలేదు. ఎందుకుంటాడు. నీళ్లకోసం పంపువద్ద కెళ్లివుంటాడు.

స్టేషన్‌లో బండి కదలబోతున్నట్లు గంట కొట్టేరు. మైక్‌లో ఎనౌన్స్‌మెంట్‌కూడా అయింది. గార్డు విజిల్ కూడా విప్పించింది. అంటే బండి కదలబోతున్నదన్నమాట? కానీ ఈయన ఏడీ!

‘ఏమండీ... ఆయన... మావారు... బండి కదులుతుందేమోనండీ. ఆయన వచ్చిందాకా రైలును కాస్త ఆపించరూ!

‘అలాగే? ఆయన్ని నేను తీసుకొస్తాగా?’ నేను లేచి జనాన్ని మూకంగా తోసుకొంటూ గేటుదగ్గరకొచ్చా ను.

రైలు కదిలింది మెల్లగా.

నీళ్లునిండిన మరచెంబుతో వగర్చుకుంటూ పరుగెత్తుకొస్తున్న ఆయన — అల్లంతదూరంలో—

‘రండి.. .రండి... ఇదే పెట్టె... నా చేయి అందుకోండి’ అతను నాకు కొన్ని అడుగుల దూరంలోనే ఉన్నాడు. కానీ రైలు వేగం పుంజుకుంటోంది. ఆయన శక్తి క్షీణిస్తోంది.

‘సార్ మీరు ఆగిపోండి. నేను చైన్ పుల్‌చేసి రైలును ఆపుతాను’ అంటూ నేను వెనక్కి తిరిగాను.

క్షణం. అంతలోనే అరుపులు. ఆగిపోయి వెనక్కి చూశాను. నాకళ్లు తిరిగిపోయాయి. దుఃఖం ఎగదన్నుకొని వచ్చింది. రైలు దానంతట అదే ఆగిపోయింది బాధతో అరుస్తూ?

* * *

‘మాస్టారూ... ఇందాక ఆ కంగారులో ఈ పొట్లం క్రిందబడింది. జాగ్రత్తచేయండి.’

పొట్లం వంక చూశాను. నా చెల్లెలికోసం కష్టపడి సంపాదించిన ఐదువేలు.

ఆ పొట్లం నాచేతికిచ్చిన వ్యక్తివైపు చూచాను. ఆ వ్యక్తి పొట్లం ఇవ్వగానే తన పని అయిపోయినట్లు జనంలో కల్పిపోయాడు.

చెయ్యి ఎత్తకుండానే ఆ వ్యక్తికి మనసులో నమస్కరించాను. రైలెక్కేటప్పుడు ప్రాణ సమానంగా భావించి జాగ్రత్తలు వహించిన డబ్బు...

ఆయన రైలెక్కలేదన్న ఆరాటంలో ఉన్నప్పుడు ఆడబ్బు నా దగ్గరవున్నట్లు స్ఫురణే లేదేం!

డబ్బుకన్నా మనిషి — మనిషియొక్క ప్రాణం విలువయినదీ కావటం చేతనేనా!

కేవలం తోటిమానవుడు, తోటి ప్రయాణీకుడయిన ఆ వ్యక్తి ప్రాణంనకే అంత విలువయినప్పుడు — అతడిని నమ్ముకొని జీవిస్తున్న భార్యకు, అతడిద్వారా జీవాన్ని పొందిన పిల్లలకు... అతని ప్రాణం. మరెంత విలువైనదో కదా!

పోయినది డబ్బు కనుక ఎవరో మహాత్ముడు తిరిగి ఇవ్వగలిగేడు. కానీ ఆయన ప్రాణాన్ని ఎవరివ్వగలరు! వారి దుఃఖాన్ని ఎవరు ఆపగలరు!

రైల్వే అధికారులు వారి లాంఛనాలను వారు ముగించారు. ఆయన శవాన్ని స్టేషన్ అధికారులకు అప్పగించా రు. రైలు మళ్లీ తన నిర్దేశితన గమ్యంవైపు పరుగులిడబోతోంది. అంతవరకు చిత్రం చూస్తూ కథలు చెప్పకొంటున్న జనం రైలు తిరిగి బయలుదేరబోతున్నదనేసరికి ఎవరిసీట్లవద్దకు వారు పరుగులు తీయసాగారు.

ఆ స్థితిలో ఆమెను పిల్లల్ని వదిలి అలా వెళ్లటమేనా తాను! వెళ్లాలి. తప్పదు పొద్దునకల్లా తను అవతల పెళ్లివారికి కట్నం డబ్బు అడ్వాన్సు ఇస్తానని మాట ఇచ్చాడు. తను మాటతప్పితే కుదిరిన ఆ సంబంధమే చెడిపోవచ్చు. అమ్మో... తన చెల్లెలి పెళ్లి...

‘ఏమండీ...’ భర్త శవంపైబడి ఏడుస్తున్న ఆమెను పలకరించలేక పలకరించాను. ఆమెకు నాలుగు ధైర్యవచనాలు చెప్పి నాదోవన నేను వెళ్దామని నా వుద్దేశం.

ఆమె నావైపు చూసింది.

‘మీకు చాలా గొప్ప విపత్తు వచ్చిపడింది అనుకోకుండా. ఇప్పుడు మీరేం చేయాలనుకొంటున్నారు! ఎక్కడికెళ్తారు! మీ వాళ్లెవరన్నా...

“నాకంతా చీకటిగా ఉందండీ. నాకేం తోచటంలేదు. నాకెవరు దిక్కుపుడు! భగవంతుడా. చేజేతులా ఆయన్ని నేనే చంపుకొన్నాను. లేకపోతే గోదావరి నీళ్లు తాగాలన్న బుద్ధి నాకెందుకు పుడ్తుంది!”

ఆ శోకానికి అంతులేదు. నీటిమాటలా, జలపాతంలా...

భర్తమరణం ఆమెకు పెద్ద షాక్. ఆ షాక్‌లో వున్న ఆమె ఏం ఆలోచించగలదు! ఏం నిర్ణయాలు తీసుకోగలదు!

రైలు తిరిగి కదలబోతున్నట్లు ప్రకటనచేసారు. చెక్ అయింది. విజిల్ వూదేడు గార్డు. జండా చూపేడు. ఇంజన్ గర్జించింది. అటు చెల్లెలిపెళ్లి. ఇటు వో. అసహాయురాలి ఆక్రందన. నామనసు అటూ ఇటూ... ఇటూ అటూ...

‘అమ్మా రైలు కదుల్తోందమ్మా. నాన్నను నిద్రలేపు. మనం కూడా రెలెక్కి వెళ్దాం.’ చిన్నపిల్ల— జయలక్ష్మి— దీనంగా తల్లి చుబుకం పట్టుకొని అంటోంది.

నేను ఆ క్షణంలో ఓ నిర్ణయానికొచ్చాను.

జయలక్ష్మిని ఎత్తుకొన్నాను.

* * *

ప్రపంచంలో దోపిడి అనేక విధాలుగా వుంటుందని నాకు తెల్సు. కానీ ఆ శవాన్ని స్టేషన్ బయటకి తీసుకొచ్చి టాక్సీ ఎక్కించేసరికి దోపిడీయొక్క వికృతరూపాలు ఎన్నెన్నో బయటికొచ్చాయి. శవాలని రాబందులు పీక్కుతింటాయంటారు.

కానీ మనుష్యుల్లో ఎన్నిరకాల రాబందులు!

డబ్బు... డబ్బు... డబ్బు...

రైల్లో ఆమె మాటల్ని బట్టి వారి కుటుంబం కలిగినదన్న అభిప్రాయం నాకు కలిగింది. ఆమెవద్ద ఈ ఖర్చులకు అవసరమైన డబ్బు వుండే వుండవచ్చు. కానీ దుఃఖంలో వున్న ఆమెను ఇపుడే డబ్బు అడగడం ఏం భావ్యం!

అంచేత అయిదువేలలోనుంచి తీసి వాడసాగాను.

శవాన్ని ఖరగ్‌పూర్‌వరకు తీసుకెళ్లటం ఎలాగూ

ద్విభాష్యం రాజేశ్వరరావు
దేవుడే రక్షించాలి
అతి త్వరలో

అసంభవం. అంచేత వారి బంధువర్గం వున్న ప్రాంతం అడిగేను. విశాఖపట్నానికి దగ్గర్లో వున్న వో వూరు చెప్పిందామె. ఆమె పుట్టిల్లుట అది.

ఆమె మాటల్ని బట్టి చూస్తే ఆమె పుట్టింటివారు కలిగినవారే అయి ఉండాలి. కనుక అక్కడికి చేరేక ఖర్చు లెక్కచెప్పి నా డబ్బు నేను తీసుకోవచ్చు.

టాక్సీ డ్రయివర్ పై డబ్బులకోసం నన్ను నానా ఇబ్బందులు పెట్టి చివరికి మమ్మల్ని ఆ వూరు చేర్చాడు.

'అదే మా తాతగారిల్లు. ఆపండి' జమీందార్ చూపించిన ఇల్లు చూచాడు.

రెండోసారి నా మతిపోయింది. పెద్దసైజు పూరిల్లు అది?

టాక్సీ ఆ ఇంటిముందు ఆగింది. ఇంట్లో జనం బయటికొచ్చి టాక్సీలోకి తొంగిచూచి విషయం తెల్సుకొని శోకాలు సాగించారు.

చెల్లెలి పెళ్లికని సంపాదించిన డబ్బులో సగానికి పైగా ఖర్చయింది. ఆ డబ్బు తిరిగి రాకపోతే పెళ్లివారికి అడ్వాన్సు ఇవ్వటం ఎలా! శవాన్ని కిందికి దించారు. టాక్సీడ్రైవర్ డబ్బుకోసం తొందరపెట్టసాగేడు. భర్తశవంపై బడి ఏడుస్తున్న ఆమెను నేను డబ్బు అడగలేను. అంచేత ఆమె తమ్ముడిని పిల్చి విషయం చెప్పేను.

'రాజమండ్రినుంచి ఇక్కడికి శవాన్ని తేవటానికి అంతడబ్బా!' అని అతను ముందు ఆశ్చర్యపోయాడు. ఆ తర్వాత ఏమనుకున్నాడో ఏమో' వుండండి అక్కయ్యతో చెప్తాను. మా దగ్గర మాత్రం వేలు కాదుకదా వందలు కూడా లేవు' అంటూ వెళ్లాడు.

వీళ్లు బీదవాళ్లు కావచ్చు. ఆమె అత్తింటివారు ధనవ ధనవంతులయి వుండవచ్చుగా! అసలు ఆమె భర్తే బోలెడంత సంపాదించి వుండవచ్చుగదా!

'అక్కయ్య మిమ్మల్ని రమ్మంటున్నదండీ'

నాకు ఆశవేసింది. పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్లయింది. అతని వెంట లోపలికెళ్లాను.

'అయ్యా మీరెవరో నాకు తెలియదు. దిక్కులేనివారికి దేవుడే దిక్కంటారు. ఆపదలోవున్న నన్ను నాబిడ్డలను, ఆదుకున్న మీరు నాకు దేవుడులాంటివారు. నా భర్తకు అనాథ ప్రేత సంస్కారం జరగటం నాకు ఇష్టం లేకపోయింది. అందుకే ఇక్కడికి తీసుకొచ్చాను. అందుకు మీరెంత కష్టపడ్డారో, ఎంతడబ్బు ఖర్చుపెట్టారో నేను గమనిస్తూనే ఉన్నాను. నా మాటల్ని బట్టి మీరు మేము ధనవంతులమని వూహించి వుంటారని నాకు తెల్సు. ఏం చెయ్యను. చెప్పండి! అందరిలాగా ధనం ఎలాగూ లేదు. భగవంతుడు అదృష్టహీనురాలుగానూ చేసాడు. ఇద్దరు బిడ్డలకీ ఏవో లోపాలు, భర్త అనారోగ్యవంతుడు. కనీసం వూహల్లోనయినా నాకు లేనిదాన్ని వున్నట్లుగా భావించుకొని ఆనందించటం తప్పంటారా! ఆ మాత్రం భాగ్యానిక్కూడా నోచుకోలేదా నేను! అంచేత...'

అంచేత ఆమె కొడుకును జమీందార్‌గా, కూతురును యువరాణిగా ఊహించుకొంది. బంగారు కలలు కంది. దర్జామాటలు మాట్లాడింది. కానీ బీదది అసలే. కనుక తన డబ్బు చెల్లించలేదు. తన చెల్లెలి పెళ్లి...

'అయ్యా మంచివాళ్లు నూటికి కోటికోకాని కన్పించని సమాజంలో మీలాంటి మహానుభావులు వుండటం మాలాంటివారి అదృష్టం. మీ మంచితనం వంచించబడ్తే అది సమాజానికే నష్టం...'

ఆమె వో క్షణం ఆగింది. నేనూ మాట్లాడలేదు.

'మా యువరాణి వైద్యానికి నుద్దేశించబడ్డ డబ్బు ఇది. మీరు ఖర్చుచేసిన డబ్బుతో పోలిస్తే ఇదేపాటి! సముద్రంలో కాకిరెట్ట. కానీ ఏం చెయ్యను! నా దగ్గర యింతకన్న డబ్బులేదు. కనుక... కనుక...'

కనుక!

'కనుక — మీరు అన్యథా భావించక — దయచేసి దీన్ని ఆ డబ్బుతో పాటుగా స్వీకరించ ప్రార్థిస్తున్నాను.'

ఆమె గుప్పెట తెర్చి నాముందుకు చాచిన ఆ వస్తువును చూచాను.

మంగళసూత్రం?

షాక్‌తిన్నట్లయి ఆమెవైపు చూచాను.

ఆమె కన్నీరు కార్చటంలేదు. కర్తవ్య నిష్ఠురాలుగా నిబ్బరంగా నిలబడివుంది.


ఆమె పట్ల నాకు గౌరవం పెరిగింది. హృదయం ఆర్ద్రమయింది. ఆరోగ్యం ఐశ్వర్యం లేకపోయినా ఆత్మగౌరవం విశ్వాసం వున్న వ్యక్తి ఆయన. ఆయన కట్టిన ఈ మంగళసూత్రం ఆయన అంతిమ యాత్ర గౌరవప్రదంగా, నలుగురు ఆత్మీయుల మధ్య జరగటానికి ఉపయోగపడ్తున్నది. అంతకన్నా దీనికి ప్రయోజనం ఏముందిప్పుడు!'

తెలుసు

''అదేవిటయ్యా అరటిపండు తొక్క తియ్యకుండానే తినేస్తున్నావ్?'' అడిగాడు పార్వతీశం.

''లోపలేముందో నాకు తెలుసులేవయ్యా!'' చెప్పాడు జగదీశం.

—డి.పి. సత్యమూర్తి (అమలాపురం)



ఆమె చేతిలో మెరుస్తున్న మంగళ సూత్రాన్నే చూస్తున్నాను నేను.

ఎంత పవిత్రమైనదది! దానివేనుక ఎన్నెన్ని పవిత్ర భావనలున్నాయి! భార్యను భర్తను దాంపత్య జీవితాన్ని, సమాజాన్ని, వున్నతంగా తీర్చిదిద్దే సాధనం కాదూ ఆ మంగళసూత్రం!

'అమ్మా. వొక చెల్లెలుకు ఆ మంగళసూత్రాన్ని కొనివ్వడానికి తీసుకెళ్తున్న డబ్బునాది. అలాగని మరో సోదరి మంగళ సూత్రాన్ని ఋణానికి చెల్లుగా తీసుకుపోనా! మంగళ సూత్రం విలువ బంగారంలో కొలవలేనిదమ్మ. భర్త బ్రతికున్నప్పుడుకంటే చనిపోయాకే స్త్రీకి ఆ మంగళసూత్రం విలువ హెచ్చు అని నా నమ్మకం. ఎందుకంటే ఇప్పుడు అది సూత్రం భర్తకు ప్రతీక. స్త్రీ యొక్క ఆత్మవిశ్వాసానికి, చిత్తస్థయిర్యానికి, మనోవికార రాహిత్యానికి ఆలంబనగా వుంటుంది. కుటుంబ వ్యవస్థ, సామాజిక వ్యవస్థ ఛిన్నా భిన్నం కాకుండా రక్షిస్తుంది. నీ బిడ్డల పురోభివృద్ధికి ఆ మంగళ సూత్రమే మార్గం చూపుతుంది. మీవారిని తీసుకొస్తా నాన్నను రైల్లో. ఆయన్ని నేను మీకెలాగూ ఇవ్వలేను. ప్రాణంతో, కనీసం ఆయన కట్టిన ఆ మంగళ సూత్రాన్ని ఆయన గుర్తుగా మీ చెంతనే వుంచుకోండి. ఈ నష్టసమయంలో వో సోదరికి నేను ఇవ్వగల బహుమతి యిదే...'

ఆమె చేతిని పట్టుకొని తెరిచివున్న ఆమె గుప్పెటను మూసాను.

బయటికి వచ్చి టాక్సీని ఎక్కి 'పోనియ్' అన్నాను దర్జాగా.

టాక్సీవీధి మలుపు తిరగబోతుండగా వెనక్కి తిరిగి చూచాను. ఆమె రెండు చేతులు జోడించి నమస్కరిస్తోంది.

ఆ గౌరవం — నమస్కారం — నాకు కాదు. మంచితనానికని నాకు తెల్సు. డబ్బుకన్నా మనిషి — మనిషి కన్నా సమాజ శ్రేయస్సు — ఆరోగ్య సమాజపు మనుగడకు ఏదో సూత్రం వుంది.

హఠాత్తుగా చేతులెత్తి నేను నమస్కరించాను.

అయిదువేల రూపాయల పొట్లం. నా చేతిలో పెట్టి తన దారిన తను వెళ్లిన వో మహాపురుషుడు నా కళ్లముందు మెదిలాడు.

'స్వార్థానికి సరిహద్దులుండాలి. పరోపకారానికి పరిమితులుండరాదు' చల్లటి గాలి గొప్ప ఆలోచన పరిమళాన్ని వెదజల్లుతోంది?

*

జాగ్రత్త?

